వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, 27 నవంబరు, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## వాషింగ్టన్‌లో గార్డ్ సభ్యులపై కాల్పులు -అమెరికా అధ్యక్షుడి ఆగ్రహం



వాషింగ్టన్ డీసీ: వాషింగ్టన్‌లో ఇద్దరు వెస్ట్ వర్జీనియా నేషనల్ గార్డ్ సభ్యులపై జరిగిన కాల్పుల ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తిని ఉద్దేశిస్తూ ఆయన ట్రూత్ సోషల్‌లో స్పందిస్తూ "ఆ దుష్టుడు, ఆ జంతువులా ప్రవర్తించిన వాడు భారీ మూల్యం చెల్లించాల్సిందే" అని హెచ్చరించారు. కాల్పుల్లో గాయపడిన ఇద్దరు గార్డ్ సభ్యులను రెండు వేర్వేరు ఆసుపత్రులకు తరలించినట్టు ట్రంప్ తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అదనంగా 500 మంది నేషనల్ గార్డ్ సిబ్బందిని నగరంలో మోహరించాలని ఆదేశించినట్టు వెల్లడించారు.



# నగరంలో సాఫ్రన్ ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయి: ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్ నవంబర్ 26: నగరంలో సాఫ్రన్ ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్‌ను నెలకొల్పడం తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్రన్ సంస్థ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా హైదరాబాద్ జీఎంఆర్ ఎయిరోపార్క్ (ఎస్ఈజెడ్) లో నెలకొల్పిన ఫెసిలిటీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ఈ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ దేశంలోనే ప్రధాన ఎయిరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా మారిందని చెప్పారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని బెంగుళూరు %-% హైదరాబాద్‌ను డిఫెన్స్ మరియు ఎయిరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఐసిసి వన్డే ర్యాంకింగ్స్.. మళ్లీ రోహిత్‌యే నెం.1 మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తలు సినిమా టిక్కెట్లు పవర్ బ్యాంకులు ఆన్‌లైన్ వార్తలు పుస్తకాలు జిల్లా వార్తలు ల్యాప్‌టాప్‌లు చారిత్రక నవలలు ఫీచర్స్ ఆర్టికల్స్ విద్య కోర్సులు ఎయిరోస్పేస్ రంగంలో ముఖ్యంగా వాటి నిర్వహణ, మరమ్మత్తులు, ఓవర్‌హాల్ వంటి సదుపాయాలతో పాటు పరికరాల తయారీ, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో సాఫ్రన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భా%ఎ%రత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. "తెలంగాణపై ఎంతో నమ్మకంతో గ్రూపు తన ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకున్నందుకు ఆ సంస్థకు మా అభినందనలు. ఈ సెంటర్ ఏర్పాటు ఎయిరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసులను అందించడంలో దేశంలోనే ఇది మొట్టమొదటి సెంటర్. ఈ ఫెసిలిటీ సెంటర్‌తో పాటు సాఫ్రన్‌కు చెందిన ఎం88 మిలటరీ ఇంజిన్ల నిర్వహణ, మరమత్తులు, ఓవర్ హాల్ (ఎంఆర్ఓ) కు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమైన పరిణామం. ఈ ఎంఆర్ఓ భారత వైమానిక దళం, నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుంది. సాఫ్రన్ దాదాపు 1300 కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ద్వారా వెయ్యి మందికిపైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుంది. మరో 41 మంది మావోయిస్టులు సరెండర్.. పెట్టుబడులను ఆహ్వానించడం, పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రగతిశీల విధానాలను అవలంభిస్తోంది. తెలంగాణ అమలు చేస్తోన్న ఎస్ఎంఇ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిల్లో ఒకటిగా నిలిచింది. ఇక్కడి ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎయిరోస్పేస్ పార్కులు, ఎస్ఈజెడ్‌లు ప్రపంచ స్థాయి ప్రముఖ కంపెనీల నుంచి భారీ పెట్టుబడులను ఆకర్షించాయి. ఎయిరోస్పేస్ రంగంలో గతేడాది ఎగుమతులు రెట్టింపయ్యాయి. గడిచిన 9 నెలల కాలంలో ఎగుమతులు 30 వేల కోట్లకు పైగా చేరుకుని, మొదటిసారి ఫార్మా ఎగుమతులను అధిగమించడం గమనార్హం. ఎయిరోస్పేస్ రంగంలో

- మిగతా 2వ పేజీలో

# తడిగుడ్డతో బీసీల గొంతు కోసింది కాంగ్రెస్

**తెలంగాణ సమాజాన్ని కదిలించిన రోజు నవంబర్ 29.. బీసీలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి..**

**పరిపాలన చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారు.. కేసీఆర్ ఆలోచనకు అనుగుణంగా మెగా టెక్స్ టైల్ పార్కు**

**దీక్షా దివస్ స్ఫూర్తిగా కదం తొక్కుదాం... వరంగల్ నుంచే కాంగ్రెస్ సర్కార్ పై పోరుచేద్దాం**

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. హన్మకొండలో పార్టీ శ్రేణులతో సమావేశం**

హనుమకొండ, వాయిస్ టుడే: రిజర్వేషన్ల నెపంతో బీసీ ల గొంతును తడిగుడ్డతో గొంతు కోసిన మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. నవంబర్ 29 దీక్షా దివస్ సన్నాహక సమావేశం బుధవారం హన్మకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అలర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ "తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో తెలంగాణ సమాజాన్ని కదిలించిన రోజు నవంబర్ 29 అని ఆ రోజు కేసీఆర్ ను ఖమ్మం జిల్లాకు తరలించిన రోజు అని ఆ ఘటన ఇంకా నా మనసులో తిరుగుతూనే ఉందన్నారు. కేయూ దగ్గర విద్యార్థుల రాస్తారోకోలో తాను పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. ఆరోజు తమను వరంగల్ సెంట్రల్ జైలులో పెట్టారని... 30గంటల తర్వాత విడుదల చేస్తే ఖమ్మం వెళ్లానన్నారు. యుద్ధ భూమిని తలపించే విధంగా తెలంగాణ కదిలిందని.. శ్రీకాంతా చారి మరణంతో మలి దశ ఉద్యమం జరిగిందన్నారు. ఈ తరం పిల్లలకు దీక్షా దివస్ గురించి తెలియదని.. తెలంగాణను రాచి రంపాన పెడుతున్న అంశాలను గుర్తు చేసుకుని పోరాటస్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కేటీఆర్ పిలుపుని చ్చారు. ఏ దీక్షతో తెలంగాణ మలుపు తిరిగిందో ఆ దీక్షను గుర్తు చేసుకోవాలని.. నాయకుడు కేసీఆర్ కు అండగా నిలువాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి అర్థమయ్యిందని.. కేసీఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారన్నారని తెలిపారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని.. బాధపడేది లేదు.. భయపడేది అంత కన్నా లేదని కేటీఆర్ అన్నారు. పరిపాలన చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని.. ఉద్యమంలో ఎలా ముందు ఉన్నారో ఇప్పుడు కూడా న్యాయవాదులు ముందు ఉంటున్నారన్నారని వాళ్లకు ధన్యవాదాలు చెప్పానన్నారు. కేసీఆర్ ఆలోచనకు అనుగుణంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కును నిర్మించారని,ఆజాంజాహి మిల్లు మూతపడి బతుకుదెరువు కోసం వెళ్లిన వారు తిరిగి వరంగల్ కు రావాలని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ని నిర్మించారన్న కేటీఆర్ కంపెనీలు వచ్చి ఇక్కడి యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించారని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య,ఉద్యోగ,రాజకీయ అవకాశాలు కల్పిస్తాం అని

- మిగతా 2వ పేజీలో



# రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోంది: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ

న్యూ ఢిల్లీ నవంబర్ 26 : రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ తెలిపారు. మన ప్రజాస్వామ్యం వ్యవస్థకు మూలం రాజ్యాంగం అని ప్రశంసించారు. సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ మర్ము నేతృత్వంలో రాజ్యాంగ దినోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగించారు. ప్రజల స్వాభిమానాన్ని కాపాడే ఎన్నో హక్కులను రాజ్యాంగం ఇచ్చిందని, రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశానని, సామాజిక న్యాయం సాధనలో భాగమే ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అని ద్రౌపదీ ముర్మూ తెలియజేశారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని, ఆర్థిక ఏకీకరణలో భాగంగా జిఎస్‌టి తీసుకొచ్చామని, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగామే మార్గదర్శి అని అన్నారు. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నామని, ఇటీవలే బిర్సాముండా 150వ జయంతిని జరుపుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికల్లో పోటీపై బీజేపీ సంచలన నిర్ణయం

హైదరాబాద్ : తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. వార్డు మెంబర్ స్థాయి నుండి జడ్పీటీసీ వరకు అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేయాలని డిసైడ్ అయింది. ఈ మేరకు పంచాయతీ ఎన్నికలపై ఇవాల బీజేపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని ఈ సందర్భంగా రామచందర్ రావు అన్నారు.

**ఏ ముఖం పెట్టుకుని ఎన్నికల్లో పోటీ**

గత రెండు సంవత్సరాలలో పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. మీడియాతో మాట్లాడిన ఆయన స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యాచరణను రూపొందించడంపై ఇవాళ సమావేశం నిర్వహించామన్నారు. గ్రామ పంచాయతీలన్ని దివాళా తీసే పరిస్థితికి

- మిగతా 2వ పేజీలో

# జిఓ నం.46ను భేషరతుగా ఉపసంహరించుకోవాలి

**జిఓ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షను ఆర్. కృష్ణయ్య**

**బీసీలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వం భరతం పడతామన్నారు..మధుసూదన చారి**

**42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు వివిధ రూపాలలో ఉద్యమాలు : డా. వకుళాభరణం**

**ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సినీ దర్శకుడు, నటుడు ఆర్. నారాయణమూర్తి**



హైదరాబాద్ నవంబర్ 26 : బీజిఓ నం.46ను భేషరతుగా ఉపసంహరించుకుని, 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు రావాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. కోర్టులో వాదనలు పూర్తికాకముందే GO 46 విడుదల చేయడం, అలాగే ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.బుధవారం నాడు ఉద్యమ కార్యాచరణలో భాగంగా నగరంలోని విద్యానగర్ బీసీ భవన్‌లో ఆర్. కృష్ణయ్య ఒక రోజు రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహనరావు అధ్యక్షత వహించారు.దీక్ష శిబిరంలో ప్రసంగించిన ఆర్. కృష్ణయ్య, GO 46 కారణంగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. పలు జిల్లాల్లో, అనేక మండలాల్లో, గ్రామాల్లో బీసీలకు ఒక్క సర్పంచ్ లేదా వార్డు సభ్యుని సీటు కూడా కేటాయించలేదని లెక్కలతో సహా వివరించారు. బీసీలకు ఇంతకన్నా పెద్ద మోసం

- మిగతా 2వ పేజీలో

# జీఓ నం.46ను భేషరతుగా ఉపసంహరించుకోవాలి



మరొకటి లేదని విమర్శించారు. ఈ మోసాన్ని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా ఉద్యమాలు, ధర్నాలు, మౌన దీక్షలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్ల వద్ద దీక్షలు, అలాగే ఈ నెల 29న రహదారుల దిగ్బంధం వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు అమలు అయ్యేంత వరకు ఉద్యమాలను ఆపేది లేదని, అవసరమైతే రోజురోజుకు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేసిన మోసానికి తగిన గుణపాఠం చెప్పాలని, బీసీల హక్కుల సాధన కోసం ఇదే సరైన సమయమని అన్నివర్గాల బీసీ ప్రజలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. శాసన మండలిలో %దీ=చా% పార్టీ ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదన చారి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యను ఖండించారు. దీన్ని తాడి గుడ్డతో గొంతు కోయడం లాంటిదని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లు సాధించేంతవరకు విశ్రాంతి తీసుకోమని, %దీ=చా% పార్టీ ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. డా. వకుళాభరణం కృష్ణమోహనరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ అంటే మోసం అనేది ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక రెండేళ్లు డ్రామా నడిపి, ఇప్పుడు ఇవ్వలేమని చేతులు ఎత్తివేయడం దుర్మార్గమని విమర్శించారు. సినీ దర్శకుడు, నిర్మాత, నటుడు ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ, రేవంత్ ప్రభుత్వం ఇలా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. దీక్షకు పూర్తి మద్దతు ప్రకటించారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ చైర్మన్ పాలూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఉద్యమాన్ని తీవ్రతరం చేసి హక్కులు సాధించడానికి సిద్ధమని తెలిపారు. రాష్ట్ర బిజెపి బిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, బిజెపి పూర్తిస్థాయి మద్దతును అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం 42 శాతం మాటకు కట్టుబడి రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ డా. ర్యాగ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం తప్పులు చేసి కేంద్రంపై ఆరోపణలు చేయడం అవివేకమని వ్యాఖ్యానించారు. రేవంత్ ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న చర్యలు అన్నీ తప్పు విధానాలేనని, నిజాయితీ ఉంటే బీసీలకు రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్ష సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. దీక్ష జరుగుతున్న సమయంలో విద్యానగర్ పరిసర ప్రాంతాలు బీసీ సంఘాల ప్రతినిధులతో కోలాహలంగా కనిపించాయి. దీక్షలో వివిధ కుల సంఘాల నాయకులు, ప్రముఖులలో గుజ్జ సత్యం, గొరిజె మల్లేశ్ యాదవ్, నీలా వెంకటేష్, జి. అంజి, సి. రాజేందర్, గుడిసె వాసుల సంఘం అద్యక్షులు బాకి రవి, భుమన్నా యాదవ్, రాజా గౌడ్, సతీష్, ఆనంద్, అన్నపూర్ణ గౌడ్, జి. పద్మ,కే. లక్ష్మి,లతా సింగ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# కోనసీమ కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**45 రోజుల్లో సమస్యల శాశ్వత పరిష్కార మార్గాల అన్వేషణ**

**సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్**

**రాజోలు నియోజకవర్గం, శంకరగుప్తం డ్రెయిన్ బాధిత**
**కొబ్బరి రైతులతో ముఖాముఖిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



రాజోలు : కొబ్బరి లేనిదే భారతీయ సంస్కృతి లేదు. మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమైన కొబ్బరిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. కొబ్బరి చెట్టుని నమ్ముకున్న వాళ్లు రోడ్డున పడకూడదు. కొబ్బరి రైతు రోడ్డు ఎక్కకూడదు. కోనసీమ కొబ్బరి రైతాంగం సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి, శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందిస్తామ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోనసీమ కొబ్బరి రైతులకు భరోసా ఇచ్చారు. 45 రోజుల్లో కొబ్బరి రైతుల సమస్యకు శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని, సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్ తో మీ ముందుకు వస్తానని తెలిపారు. కోనసీమ కొబ్బరి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం పరిధిలోని కేశవదాసుపాలెం వద్ద శంకరగుప్తం, కేశనపల్లి డ్రెయిన్ నుంచి సముద్రపు నీరు పోటెత్తడం కారణంగా పాడైన కొబ్బరి పంటను పరిశీలించారు. మోడుబారిన కొబ్బరి చెట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. తలలు వాల్చేసిన కొబ్బరి చెట్లను పరిశీలించారు. శంకరగుప్తం డ్రెయిన్ సమస్య ఎన్నేళ్లుగా ఉంది? సమస్య ఎప్పటి నుంచి తీవ్రమైంది? శంకరగుప్తం డ్రెయిన్ ఎక్కడి నుంచి ఎక్కడి వరకు విస్తరించి ఉంది? డ్రెయిన్ ఏమైనా ఆక్రమణలకు గురైందా అన్న వివరాలపై జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ , ఉద్యాన శాఖ అధికారులను ఆరా తీశారు. కొబ్బరి తోటలకు తిరిగి పునరుజ్జీవం పోసే అంశంపై శాస్త్రవేత్తలతో చర్చించారు. అనంతరం పంటలు నష్టపోయిన 13 గ్రామాల ప్రజలతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కోనసీమ ప్రాంతంలో గతంలో పర్యటించిన సందర్భంలో శంకరగుప్తం డ్రెయిన్ సమస్య ఇంత తీవ్రంగా లేదు. సమస్య నా దృష్టికి వచ్చిన తర్వాత సమగ్ర అధ్యయనం జరిపి శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషించాలని భావించా. మోడు బారుతున్న కొబ్బరి చెట్లకు పునరుజ్జీవం పోయగలమా లేదా? కొత్తగా చెట్లు నాటితే ఎన్నేళ్లకు పంటకు వస్తాయి? ఈ లోపు రైతులకు ఉపాధిపరంగా ఏం చేయగలం? తదితర అంశాలపై సమగ్ర ప్రణాళిక అవసరం. సమస్యపై మూలాల నుంచి అవగాహన తెచ్చుకుంటే తప్ప శాశ్వత పరిష్కారం వెతకలేమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేయాలి. రోడ్లు వేయాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. విపత్తులు సంభవించినప్పుడు పరిహారం ఇవ్వాలి. కూటమి ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధికీ ప్రాధాన్యత ఇస్తుంది. గత ప్రభుత్వం కనీసం ఉద్యోగులకి సమయానికి జీతాలు ఇవ్వలేదు. గత ప్రభుత్వ తాలూకు లోటుని పూడ్చే ప్రయత్నం చేస్తున్నాం. మేము బాధ్యతగా ఉన్నామని అన్నారు.

కోనసీమ ప్రాంతంలో లక్ష ఎకరాల్లో కొబ్బరి సాగు అవుతోంది. ఇక్కడ కోకోనట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం మాత్రమే ఉంది. కోనసీమలో కోకోనట్ బోర్డు ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం. ఓఎన్జీసీ కార్యకలాపాలు కూడా సమస్యకు కారణం అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. స్థానిక పార్లమెంటు సభ్యులతో సహా మనకు 21 మంది ఎంపీలు ఉన్నారు. వారితో కలసి కోనసీమ కొబ్బరి రైతుల సమస్యను కేంద్రం ముందు ఉంచుతాం. సమస్య మూలాలు వెతికి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

# సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ద్రోహ వైఖరి

**129 మంది అన్ ఫిట్ కోసం పెట్టుకుంటే 23 మందికే ఆమోదం**

**కార్మికులకు ద్రోహం చేసే నైజాన్ని బయటపెట్టుకున్న ప్రభుత్వం**

**ఎట్టి పరిస్థితుల్లో దీనికి అంగీకరించం. అందరికీ కోరుకున్నట్లు న్యాయం చేయాలి లేదంటే ప్రజా పోరాటాల ద్వారానే మీకు బుద్ధి చెప్తాం.**

**జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్ : సింగరేణి లో డిపెండెంట్ ఉద్యోగాలు పోకుండా ఉండేందుకు తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ పోరాటం చేశాయి. ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ బోర్డు పెట్టింది. కానీ కార్మికులకు ద్రోహం చేసే తన నైజాన్ని బయటపెట్టుకుందని కవిత ఆరోపించారు. మొత్తం 129 మంది తాము రిటైర్ అయి తమ పిల్లలు, కావాల్సిన వారికి ఉద్యోగం ఇప్పించాలనుకున్నారు. సింగరేణి లో యువరక్తాన్ని ఉండేలా ప్రయత్నం చేశారు. తద్వారా తమ కుటుంబం బాగుంటుందని భావించారు. కానీ మొత్తం 129 మంది లో 23 మందిని మాత్రమే అన్ ఫిట్ గా గుర్తించారు. మిగతా వారందరినీ అండర్ గ్రౌండ్ నుంచి సర్ ఫేస్ కు తెచ్చారు. దాంట్లో కూడా సీనియారిటీ పాటించలేదు. వారిని పదిమందిలో ఒకరిగా చేశారు. అసలు మేము పనిచేసే పరిస్థితిలో లేమని వారు చెబుతుంటే 23 మందిని మాత్రమే అన్ ఫిట్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో దీనికి మేము అంగీకరించమని అన్నారు. గతంలో మేము ఉన్నప్పుడు అధికారులను ఒప్పించి 85 శాతం వరకు అన్ ఫిట్ చేయించేది. మిగతా వారిని కూడా మళ్లీ మళ్లీ మెడికల్ బోర్డు కు తీసుకొచ్చి అన్ ఫిట్ అయ్యేలా కృషి చేశాం. సింగరేణి సంస్థ కొనసాగాలి. సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఉండాలి అనే ఉద్దేశంతో చేశాం. నడుములు పోయేదాక సింగరేణి కోసం పనిచేసిన కార్మికుని బిడ్డలకు భరోసా ఉండాలని కృషి చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ స్పిరిట్ ను తుంగలో తొక్కింది. ఆ అంశాలే లేకుండా, సింగరేణి మీద కనీసం ప్రేమ లేకుండా 18 శాతం మందికే అన్ ఫిట్ చేయటమంటే ఇది చాలా అన్యాయం. రోడ్ల మీద పడి పోరాటం చేసే దాకా మెడికల్ బోర్డును పెట్టరు. పెట్టిన తర్వాత దొడ్డి దారిన అన్యాయం చేయటం సరికాదని అన్నారు. అన్ ఫిట్ కాదని మీరు ఎవరినైతే 84 మందిని సర్ ఫేస్ లో వేశారో వాళ్లంతా కూడా అన్ ఫిట్ కావాలని కోరుకున్నారు. వారందరినీ కూడా అన్ ఫిట్ చేయాలని కోరుతున్నాం. గతంలో కూడా 54 మందితో మెడికల్ బోర్డు పెట్టారు. అందులో తీవ్రమైన అన్యాయం చేస్తూ నలుగురిని మాత్రమే అన్ ఫిట్ చేశారు. ఆ 50 మందిని ఎందుకు మెడికల్ బోర్డుకు పిలవలేదు? తక్షణమే వాళ్లను కూడా పిలవాలని అన్నారు. ఎవరైతే వాళ్ల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని భావిస్తున్నారో వాటిని ఇవ్వటమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలి. కానీ ఆ ఉద్యోగాలను ఇవ్వకుండా ఆపేందుకు ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు మారకపోతే మళ్లీ ప్రజాపోరాటలతో మీకు బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

## నగరంలో సాఫ్రన్ ఎయిరోస్పేస్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు తెలంగాణ అభివృద్ధిలో ఒక మైలురాయి: ముఖ్యమంత్రి రేవంత్

తెలంగాణ కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి అవార్డును పొందింది. రాష్ట్రంలో నెలకొల్పిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా విమానాల నిర్వహణ అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే అంశంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. నైపుణ్యతను మెరుగుపరచడానికి టాటా టెక్నాలజీస్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 100 ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దాం. ప్రపంచ దేశాల్లోనే అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలన్న సంకల్పంతో హైదరాబాద్ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నాం. భారత లక్ష్యాలను చేరుకోవడంలో భాగస్వామిగా ఉండాలని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం.." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సాఫ్రన్ గ్రూప్ చైర్మన్ రాస్ మెకలెన్స్, సీఈఓ, డైరెక్టర్ ఒలివర్ అండ్రీస్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ సీఈవో స్టీఫేన్ క్యూయెల్, జిఎంఆర్ గ్రూపు సంస్థల చైర్మన్ జిఎం రావుతో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## తడిగుడ్డతో బీసీల గొంతు కోసింది కాంగ్రెస్

బీసీ ఓట్లను దండుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ విషయంలో ఐదు రకాలుగా మాట్లాడుతున్నారని.. 42 శాతం రిజర్వేషన్ల కోసం 160 కోట్లు ఖర్చుపెట్టారని బీహార్ లో రాహుల్ గాంధీ డబ్బా కొట్టారని ఎద్దేవాచేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన 24 శాతాన్ని 17 శాతానికి తగ్గించారని.. బీసీలను మోసం చేసిన రేవంత్ సర్కార్ ను ఏం చేయాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. నర్మెట్ట మండలంలో 17 గ్రామాలు ఉంటే ఒక్కటే సీటు బీసీలకు కేటాయించారని.. కుల గణన చేసి బీసీల సంఖ్య తగ్గించారని కేటీఆర్ ఆరోపించారు. తడిగుడ్డతో గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎంను గల్లీ గల్లీలో ఉరికిం చామని.. కేసీఆర్ పోరాట స్ఫూర్తితో దీక్షా దివస్ స్ఫూర్తిగా కదం తొక్కుదామన్నారు. కాకతీయ కళాతోరణాన్ని తెలంగాణ రాజచిహ్నంలో తొలగిస్తున్న వరంగల్ నుంచే కాంగ్రెస్ సర్కార్ పై పోరాటంతో కదం తొక్కుదామన్నారు. కేసీఆర్ 11 రోజులు అన్న హారాలు మాని తెలంగాణ ప్రజల కోసం చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించారని.. ఏ ఎలక్షన్ వచ్చినా కేసీఆర్ ఇచ్చిన పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు. పెద్ద ఎత్తున దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రంలో పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,నన్నపునేని నరేందర్,దాస్యం వినయ్ భాస్కర్,గండ్ర వెంకట రమణా రెడ్డి,శంకర్ నాయక్,పోచం పల్లి శ్రీనివాస్ రెడ్డి,వాసుదేవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో పోటీపై బీజేపీ సంచలన నిర్ణయం

బీఆర్ఎస్ తీసుకువస్తే దాన్ని కొనసాగించింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. రైతు వేదికలు, హరితహారం, శ్మశానవాటికలు ఏవి కట్టినా అవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులేనన్నారు. ఏ పని కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా కేటాయించలేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు కూడా డైవర్ట్ చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ దేనన్నారు. గ్రామీణ పేదలను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

**కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని తేలిపోయింది:**


కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని తేలిపోయిందని బీసీలను ఏ రకంగా మోసం చేయాలని నూటికి నూరు శాతం కాంగ్రెస్ మోసం చేసిందని కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. మహిళలకు పండగలకు చీరలను పెడతారు. కానీ ఇవాళ రాష్ట్రంలో తద్దినాలకు చీరలను పంచిపెడుతున్న పరిస్థితి కనిపిస్తోందని విమర్శించారు. రెండు బతుకమ్మ పండగలు పోయినా ఇవ్వని చీరలు గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందనగా హడావుడిగా పంపిణీ ప్రారంభించారని ఆరోపించారు. ఎలక్షన్స్ ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో వెంటనే చీరలు పంచుతూ మున్సిపాలిటిల్లో మాత్రం పంచడం లేదని ఇదంతా ఎన్నికల కోసమే చేస్తున్నారని అర్థం అవుతోందన్నారు. చీరలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పంపిణీ చేస్తున్నారని ఈ చీరలకు నిధులు ప్రభుత్వం నుంచి కేటాయించారా లేక గాంధీ భవన్ నుంచి కేటాయించారా అని నిలదీశారు.

## బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్

**ఇందిరమ్మ చీరలపై**

**బీఆర్ఎస్ లీడర్ల దుష్ప్రచారం తగదు**

**ఆడబిడ్డలు, మహిళా సంఘాలు ఎంపిక చేసుకున్న డిజైన్లలోనే చీరలని ఇస్తున్నాం**



హైదరాబాద్ : ఇందిరమ్మ చీరలపై బీఆర్ఎస్ లీడర్ల దుష్ప్రచారం తగదని మంత్రి సీతక్క మండిపడ్డారు. ఆడబిడ్డలు, మహిళా సంఘాలు ఎంపిక చేసుకున్న డిజైన్లలోనే చీరలని ఇస్తున్నాం. అయినా కలర్ బాగాలేదని, డిజైన్ బాగాలేదని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు . సహజంగానే ఆడవాళ్లు ఎదుగుతుంటే ఓర్వలేనితనం కేటీఆర్ హరీష్ రావులది. ఆడబిడ్డలు చీరలు తీసుకుని సంబరపడుతుంటే అవి వారి కళ్ళకు కనిపించడం లేదు.. వారు సంతోషంగా ఉంటే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్లాగా ఇవి సూరత్ నుంచి కిలోల లెక్కన తీసుకొచ్చిన చీరలు కాదు..సిరిసిల్ల నేతన్నలు తమ చేతితో స్వయంగా నేసిన చీరలు.. కావాలంటే కేటీఆర్, హరీష్ రావు, కవిత స్వయంగా సిరిసిల్ల వెళ్లి నేతన్నలను వెళ్లి అడగవచ్చు కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు కావాలని చీరలు బాగా లేవంటూ మాట్లాడటం సిరిసిల్ల నేతన్నలని అవమానించేలా ఉన్నాయి. చీరల్ని కొందరికే, మహిళా సంఘాల వారికే ఇస్తున్నామని ఆరోపణలు చేస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఇస్తూనే సభ్యత్వం లేని వారిని సైతం సంఘంలోకి ఆహ్వానిస్తూ వారికి సారె పెడుతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఏం చేసినా బీఆర్ఎస్ నేతలు ఓర్చుకోవడం లేదు. ఫ్రీ బస్సు పెడితే బ్రేక్ డాన్స్ చేసుకోవాలని, కొట్టుకుంటున్నారని దుష్ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇకనైనా తమ బుద్ధి మార్చుకుంటే మంచిది.. మహిళలకు మంచి జరుగుతుంటే స్వాగతించడం సంతోషించడం నేర్చుకోండని అన్నారు.

# భారత ప్రజాస్వామ్యానికి పునాది – రాజ్యాంగ దినోత్సవం

## బాలానగర్ సీఐ నర్సింహా రాజు




కూకట్‌పల్లి, నవంబర్ 26(వాయిస్ టుడే): భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది వేసిందని, ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారని సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్‌ఎమ్ అరుణజ్యోతి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సరిగ్గా ఇదే రోజున 1949, నవంబర్ 26వ తేదీన, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని తెలిపారు. ఈ చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని గర్వంగా తెలిపారు, దీని రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డా. బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షత వహించిన ముసాయిదా కమిటీ, ప్రపంచంలోనే అతి పొడవైన లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిందని.. ఇందులో 395 ఆర్టికల్స్, 22 భాగాలు, మరియు 12 షెడ్యూల్స్ ఉన్నాయన్నారు. రాజ్యాంగ ప్రాముఖ్యతను పునరుద్ఘాటించడంతోపాటు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ మౌలిక సిద్ధాంతాలను నొక్కిచెప్పారు.

### సైబర్ నేరాలు, డ్రగ్స్ పై అవగాహన

ఇటీవల సైబర్‌నేరాలు అధికమయ్యాయని, ప్రస్తుతం మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వాటిని అరికట్టేందుకు ప్రజలు సైబర్ నేరగాళ్ల చెప్పిన మాటలు నమ్మవద్దని, వెంటనే పోలీసులను సంప్రదించి సహకరించాలన్నారు. విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణజ్యోతి తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

### రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత: ఎర్ర యాకన్న

కూకట్‌పల్లి, నవంబర్ 26 (వాయిస్ టుడే): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న అధ్యక్షత వహించారు. రాజ్యాంగ నిర్మాత, భారత మహా రత్నుడు, భారత ప్రజాస్వామ్యానికి శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎర్ర యాకన్న మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం మనందరికీ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, న్యాయం అనే ప్రాథమిక హక్కులను ప్రసాదించిన గొప్ప పత్రం. భారత గణతంత్రాన్ని ప్రపంచంలో అత్యుత్తమ ప్రజాస్వామ్యంగా నిలబెట్టడానికి రాజ్యాంగం బలమైన పునాది" అని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే యువత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని, సమాజంలో ఉన్న వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులవ్వాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, నిజాయితీతో ప్రజలకు వాస్తవాలు తెలియజేయడం పత్రిక ధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి నగేష్, సాంస్కృతిక శాఖ కార్యదర్శి రంజిత్ ముదిరాజు, జాయింట్ సెక్రెటరీ అంజిబాబు, సుజాత, సభ్యులు బబ్బికాంత్, అనిల్ కిషోర్, శివ కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్



## ప్రమాణ శ్రీకారోత్సవంలో పాల్గొన్న బండి రమేష్

కూకట్‌పల్లి, నవంబర్ 26(వాయిస్ టుడే): నగరంలోని ప్రతిష్టాత్మక జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నూతనంగా శాసన సభ్యుడిగా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ ప్రమాణ శ్రీకారోత్సవ కార్యక్రమం అసెంబ్లీలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నవీన్‌కు బండి రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు అందు బాటులో ఉంటూ నిరంతరం వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని రమేష్ సూచించారు.

## బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ స్పోర్ట్స్ మీట్- 2025 లో పాల్గొన్న పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ, ఎం.ఈ.ఓ వెంకటయ్య



శేరిలింగంపల్లి, నవంబర్ 26 (వాయిస్ టుడే): గచ్చిబౌలి స్టేడియంలో బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ శేరిలింగంపల్లి మండలం ఆధ్వర్యంలో బుధవారం స్పోర్ట్స్ మీట్–2025 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమన్నీ పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ, మండల విద్యాధికారి వెంకటయ్య తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ శేరిలింగంపల్లి మండలం ఆధ్వర్యంలో క్రీడా మహోత్సవం (స్పోర్ట్స్ మీట్) నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయం అని, టగ్ ఆఫ్ వార్,త్రో బాల్,ఖో,ఖో,క్రికెట్ మరియు రన్నింగ్ వంటి ఆటలు నిర్వహించడం జరుగుతుంది. పిల్లలు చదువు లతో పాటు, ఆటలు చాలా కీలకం అని, పిల్లలలో దాగిన సృజనాత్మకత ను వెలికి తీయడానికి ఎంతగానో తొడపడుతుంది అని, క్రీడల తో శారీరక శ్రమ తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, చదువుల తో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని అప్పుడే మంచి భావి పౌరులుగా దేశానికి సేవలు అందిస్తారు అని,తల్లిదండ్రులకు ,దేశానికి మంచి సేవలు అందించాలని, విద్య అభివృద్ధికై ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని పీఏసీ ఛైర్మన్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా నా దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని, నా సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని పీఏసీ ఛైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.



## శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 26(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శుభాష్ నగర్ డివిజన్, అపురూప కాలనీలోని జనాప్రియ అపార్ట్మెంట్ లో అయ్యప్ప స్వామి మహాపడి పూజలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములు కూన శ్రీశైలం గౌడ్ ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు..

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం



శేరిలింగంపల్లి, నవంబర్ 26 (వాయిస్ టుడే): గౌలిదొడ్డిలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు భారత రాజ్యాంగ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య నాగేశ్వరరావు మాట్లాడుతూ "1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు. ఈ రోజునే భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. గతంలో దీనిని 'నేషనల్ లా డే'గా జరుపుకునేవారము డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ 125వ జయంతోత్సవమైన 2015వ సంవత్సరము నుండి భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాము" అని అన్నారు. మన రాజ్యాంగం భారత పౌరులందరికీ న్యాయము, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి లక్షణాలను అందిస్తుంది. భారత రాజ్యాంగ పీఠిక రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపాన్ని తెలియజేస్తుంది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 నుండి ఇండియా సర్వ సత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. అందువలననే మనము ప్రతి యేటా జనవరి 26న రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకుంటున్నాము" అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరి చేత రాజ్యాంగ పీఠిక (ప్రియాంబుల్) ను చదివించారు. భావి భారత పౌరులైన విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి. అలాగే ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలి " అని కోరారు. ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ మల్లారెడ్డీ అధ్యాపకులు బసవయ్య , సత్యనారాయణ , లింగయ్య , బిక్షమయ్య , కిషోర్ , అంజి , డాక్టర్ లింగరాజు విద్యార్థులు , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## హైదరాబాదు ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 బ్రోచర్ ఆవిష్కరణ

### టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, నవంబర్ 26: హైదరాబాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ – 2025 బ్రోచర్ ను టీపీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ కరాటే డూ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం ఆవిష్కరించారు. డిసెంబర్ 13, 14 తేదీల్లో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు జరగనున్నాయి. ఛాంపియన్షిప్ ను సీకోకై కరాటే తెలంగాణ సంస్థ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ తో కలిసి ఈ పోటీలను నిర్వహిస్తోంది. కరాటే ఇండియా ఆర్గనైజేషన్ (కేఐఓ) అనుమతితో ఈ జరుగుతున్నాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఇది వరల్డ్ కరాటే ఫెడరేషన్ (డబ్ల్యూకెఎఫ్) కు అనుబంధంగా ఉంది. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "హైదరాబాదు ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ యువ కరాటే విద్యార్థులకు తమ నైపుణ్యాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రదర్శించే అద్భుతమైన వేదికగా నిలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా యువతలో కరాటే కళ ను ప్రోత్సహించడం, వారిలో ఆత్మవిశ్వాసం, స్ఫూర్తిని మరింత పెంచడమే లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో సెల్యూట్ మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్, ఏ.కె.ఎఫ్.జడ్జ్, డబ్ల్యూ.కె.ఎఫ్. సెన్సై తాడూరి కనక రాజు, తెలంగాణ కరాటేడూ అసోసియేషన్ కోశాధికారి రామ స్వామి, విజయ్, భరత్, జి.కే.గణేష్ పాల్గొన్నారు.




## చిన్నారుల ఆప్యాయత మరిచిపోలేనిది

### వైష్ణవి సంస్థల ఛైర్మన్ కబీర్

రామంతాపూర్ వైష్ణవి ఒలంపియాడ్ పాఠశాలలో "విష్–డిష్" ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు చదువుతో పాటు బిజనెస్ స్కిల్స్ పట్ల అవగాహన అవసరమని వైష్ణవి పాఠశాల ఛైర్మన్ మహమ్మద్ కబీరు అన్నారు. ఈ కార్యక్రమానికి సినియర్ కాంగ్రెస్ నాయకులు.వి హనుమంతరావు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర రెడ్డి హబ్సిగూడ కార్పోరేటర్ చైతన్య హరీష్, రఫిక్, తౌఫిక్, సందీప్, ఉపేందర్ రెడ్డి నయీమ్ పాల్గొన్నారు. ఫణిపవన్ సి.ఇ.ఒ. ఈ అభ్యాస్ అకాడెమి సి.ఇ.ఒ ఎస్.ఎస్.ఎం.పి. స్పోర్ట్స్ డైరెక్టర్ సుభీర్ ఖాన్ పాల్గొన్నారు. విద్యార్థులందరు ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రకరకాల రుచులతో నిండిన వంటలు చేసారు. కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులందరు చిరునవ్వుతో కేవలం మార్కుల ర్యాంకుల వెనుక పరుగెత్తే ప్రైవేటు విద్యా సంస్థలున్న హబ్సిగూడ గణేష్ నగర్ వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో ఆకట్టుకుందన్నారు.



## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

యాదగిరిగుట్ట (వాయిస్ టుడే) యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మంజుల మేడం మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం యొక్క గొప్పతనం గురించి మరియు రాజ్యాంగం రచించినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క గొప్పతనం గురించి రాజ్యాంగం వల్లనే మనము స్వేచ్ఛ సమానత్వంతో మన హక్కులను సాధించుకుంటున్నామని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాంబాబు సార్ రాజ్యాంగ పీఠికను విద్యార్థులకు చదివి వినిపించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్కందగిరి శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి వెండి ఆభరణాలకు సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ 1,01,000 రూపాయల విరాళం

హైదరాబాద్, నవంబర్ 26(వాయిస్ టుడే): హైదరాబాద్ పాత బస్తీ చత్రినాక స్కంద షష్టి సందర్భంగా స్థానిక వాస్తవ్యులు సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ స్కందగిరి సుబ్రమణ్య స్వామి దేవాలయంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి వెండి ఆభరణాల కోసం రూ.1,01,000 విరాళం అందజేశారు. ఈ మేరకు శ్రీ కృష్ణన్ మేనేజింగ్ ట్రస్టీ, విశ్వం, సంజయ్ యాదవ్, అనురాధ యాదవ్, లయన్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తి భావంతో ఆధ్యాత్మికతను దైవాత్మకత ద్వారా స్వామివారికి నిష్ఠతో పూజించే సంస్కృతి నేపథ్యంలో తలకు తోచిన దైవభలంతో కుటుంబం సభ్యులు స్వామి కటాక్షం అనుగ్రహం పొందాలని కోరారు.



# రాజ్యాంగం విలువలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్



సికింద్రాబాద్, నవంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): భారత రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గ్రంథాలయ సంస్థల చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. 76వ రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్, అధ్యక్షులు బెల్లపు దుర్గారావు అధ్యక్షతన న్యాయ సేవా రత్న అవార్డ్స్-2025 కార్యక్రమాన్ని నిర్వహించి న్యాయవాదులకు న్యాయ సేవ రత్న అవార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గ్రంథాలయ సంస్థల చైర్మన్ డాక్టర్ రియాజ్, బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, బీసీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, బీసీ నాయకులు చిట్యాల శ్వేత ఐలమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ. బహుళ మతాల సంతతులు భౌగోళిక భిన్నత్వం ఉన్న భారతదేశం ఐక్యతను భారత రాజ్యాంగము రక్షించుతుందని పేర్కొన్నారు. స్వతంత్రం ఉద్యమ త్యాగమూర్తుల ఆశయ సాధనలో భారత రాజ్యాంగం నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించబడిందని గుర్తు చేశారు. రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చి దేశం గణతంత్రంగా మారిందని, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్. అంబేద్కర్, జవహర్ లాల్ నెహ్రూ, తదితర మహనీయుల కృషి ఉందన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం రాజ్యాంగ విలువల రక్షణకు భారత స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తికి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మహనీయులు చూపిన అమూల్యమైన బాటను ఎంచుకొని భారత రాజ్యాంగం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని ప్రతి పౌరుడికి న్యాయం స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక హక్కులను కల్పిస్తుందని తెలిపారు.రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుకోవడం, పౌర హక్కులు, బాధ్యతలను పాటించడం ప్రతీ ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్ చేర్యాల చింతల మల్లేశం తదితర నాయకులు పాల్గొన్నారు.



## నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల రియూనియన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, నవంబర్ 26(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐడిపిఎల్, వైఎంఎస్ కాలనీలోని నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల రియూనియన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొనడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఎంతోమంది ఉత్తములను తయారుచేసిందని కొనియాడారు. భావితరాల భవిష్యత్తు నాలుగు గోడల మధ్య భద్రపరిచి ఉందని కాబట్టి విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్వో రమేష్ , ఎంఈవో జెమినీ , సిఐ గడ్డం మల్లేశ్, డైరెక్టర్ ఇందిరా , కార్పొరేటర్ మొహమ్మద్ రఫీ, అరువ శంకరయ్య పాటు తదితరులు పాల్గొన్నారు.



## ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్26(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 వ డివిజన్, బాలాజీ హిల్స్ కాలనీ, ఇందిరమ్మ ఫేజ్ 2 లోని శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో జరగబోయే శ్రీ లలిత త్రిపుర సుందరీ సమేత మహా మృత్యుంజయేశ్వర (మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, నర్సారెడ్డి వీరారెడ్డి, ఆలయ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, జూలకంటి లక్ష్మారెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ కాలబైరవ స్వామి సహిత విశ్వేశ్వర దేవస్థానము 1వ వార్షికోత్సవ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ నవంబర్ 26(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి ఫాక్స్ సాగర్ వద్ద శ్రీ కాలబైరవ స్వామి సహిత విశ్వేశ్వర దేవస్థాన%శీ% 1వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో సింహాచలం పంతులు, కిరణ్(బిల్లా), మునిందర్, శ్రీనివాస్, హాసిని గౌడ్, నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,కూన చంద్రశేఖర్ గౌడ్, సందీప్ గౌడ్,స్వరాజ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## బీకేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6వ ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్ నవంబర్ 26(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ న్యూ శివాలయ నగర్ లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా పేద మధ్య తరగతి ప్రజలు ఉండే ప్రాంతం కాబట్టి , ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో మేలు చేస్తాయని తెలియజేశారు.

బి కేర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలకు ప్రజల నుండి మంచి ఆదరణ లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు భవిష్యత్తులో మా బి కే ఆర్ ఫౌండేషన్ తరపున ప్రజలకు మరెన్నో సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందం చే ఉచిత వైద్య శిబిర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా బొంగునూరి కిషోర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరుష శైలం యాదవ్ నరసింహారెడ్డి ఆర్ సాదు యాదవ్ గజ జగన్ ముదిరాజ్ రచ్చ నాయక్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మౌనిష్ యాదవ్ డివిజన్ యూత్ అధ్యక్షులు శివ తేజ సందీప్ రెడ్డి నాని నరేష్ మహేష్ సమీర్ హరీష్ హరిదాస్ వెంకన్న శ్రీనివాస్ మరియు కాలనీ ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా, సమస్య పరిష్కారానికి కృషి చేస్తా....

### ముషీరాబాద్ బిఆర్ఎస్ నాయకుడు పూస గోరఖ్నాథ్



సికింద్రాబాద్, నంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ముషీరాబాద్ డివిజన్లో చాపల మార్కెట్ బోయ బస్తీలోని రోడ్లు గుంతల మయంగా మారాయని, గత సంవత్సర కాలంగా అధికారులకు ఫిర్యాదు అందించిన ఆన్లైన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకునే వారు లేరని స్థానిక వ్యాపారస్తులు బిఆర్ఎస్ నాయకులు పూస గోరఖ్నాథ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే మార్కెట్లోని బోయ బస్తీ లో పర్యటించి, రోడ్లను పరిశీలించి సమస్యను పరిష్కరించే దిశలోనే కృషి చేస్తున్నానని, విషయాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకెళ్తానని గోరఖ్నాథ్ స్థానిక వ్యాపారస్తులకు, స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. తొందరలోనే మరమ్మత్తులు చేయించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

## శివ లింగ ప్రతిష్ఠాపన మహోత్సవంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్



కుత్బుల్లాపూర్ నవంబర్ 26(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్-2 లో వైభవంగా శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ లలితా త్రిపుర సుందరి సమేత మహా మృత్యుంజయేశ్వర(మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్య స్వామి శిఖర ప్రతిష్ఠా మహోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ మహోత్సవంలో భాగంగా జరిగిన శివ లింగం ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 8వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల మధుసూదన్ పాల్గొని, నూతనంగా ప్రతిష్ఠించిన శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ... ఈ దేవాలయం భక్తులందరికీ ఆశీస్సులు అందించి, నిజాంపేట్ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## బీసీలను వంచించిన రేవంత్

**తక్షణమే 46 జీవోను రద్దు చేసి సర్పంచ్ ఎన్నికలు వాయిదా వేయాలి ...**

**42 శాతం బీసీ రిజర్వేషన్ల సాదన సమితి...**

**ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో, నిరసన...**

సికింద్రాబాద్, నవంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీలను వంచన చేసి జీవో 46 తీసుకొచ్చి బీసీలను రాజకీయంగా గొంతు కోస్తున్నారనీ, వేంటనే 46 జీవో ను రద్దుచేసి సర్పంచ్ ఎన్నికలు వెంటనే వాయిదా వేయాలనీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాదన సమితి డిమాండ్ చేసింది . ఈ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాదన సమితి ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డా,,విషారదన్ మహారాజ్ మాట్లాడుతూ కామారెడ్డి 42 శాతం బీసీ రిజర్వేషన్ల డిక్లరేషన్ అమలు చేయక పొగ చెల్లని జీవోలు ఇచ్చి న్యాయస్థానం లో సిగ్గు తీసుకోవడమే గాక పార్టీ పరువును బజార్లో పెట్టిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మెన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ చెప్పినట్లుగా ఇతన ఇస్ సెధారి ఉత్నే భాగ్య దారి అని ఏ ఒక్క హామీ నెరవేర్చ లేదన్నారు.ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ ఏ ఒక్కటి నెరవేర్చకుండా అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి డిల్లీ తీసుకెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ దగ్గర బీసీ బిల్లుపైన చర్చించకుండా పార్ల మెంటు లో బీసీ బిల్లు పెట్టే ఏ ఒక్క కార్యాచరణ నేటికి చేపట్టక పోవడం దుర్మార్గం, ఏ ముఖ్యమంత్రి చేయని ద్రోహం రేవంత్ రెడ్డి బిసిలకు చేశారని బీసీలను చైతన్యం చేసి ప్రభుత్వం భరతం పడుతామని హెచ్చరించారు%ౌ%బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ 46జీవోను ను వెంటనే రద్దు చేసి సర్పంచ్ ఎన్నికలు వాయిదా వేయాలని, బీసీ మంత్రులు ,ఎమ్మెల్యేలు,మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు,కార్పొరేషన్ల చైర్మన్లు తక్షణమే రాజీనామా చేసి బీసీ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు%ౌ%రేవంత్ రెడ్డి అగ్రకుల ఉగ్రవాదిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ ఛైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్ , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి అర్హుడు కాదని మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి బీసీలను నట్టేట ముంచి బీసీలను విద్యా పరంగా, ఉద్యోగ పరంగా,రాజకీయ పరంగా అణచి వేసే రేవంత్ రెడ్డి ఒక్కరోజు కూడా ముఖ్యమంత్రిగా కోన సాగే హరహత లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బైరు శేఖరు,అంబాల నారాయణ గౌడ్ ,ఎలికట్టే విజయకుమార్ గౌడ్, సింగం నాగేశ్వర్ గౌడ్ ,అవ్వారు వేణు ,రాఘవేంద్ర ముదిరాజ్, వినోద్ యాదవ్,పొన్నం దేవరాజ్ గౌడ్, మమత గౌడ్,దామోదర్ గౌడ్,గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్ మరియు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక బీసీని నాయకునిగా ఎదగనీయరా...

**ఎన్ని ఏండ్లు అయినా రెడ్డిలే వుండాలా...**

**పున్నా కైలాష్ నేతకు సంపూర్ణ మద్దతు...**

**ఓయూ జెఏసి చైర్మన్ బాలకృష్ణ నేత....**

సికింద్రాబాద్, నవంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీకి పున్నా కైలాస్ నేత చేసిన సేవలు గుర్తించిన హై కమాండ్..సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో నల్గొండ డిసిసి అధ్యక్షునిగా పదవి కల్పించారని, ఇది జీర్ణించుకోలేని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కైలాష్ నేతపై కక్ష గట్టి హై కమాండ్ కి లేఖ రాయడం ఎంతవరకు సమంజసం అని, ఒక బీసీ బిడ్డ, పద్మశాలి బిడ్డకు అధిష్టానం పదవి ఇస్తే ఎందుకు జీర్ణించుకోలేక పోతున్నారని ఓయూ జేఏసీ చైర్మన్ బాలకృష్ణ నేత ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా నల్గొండ డీసీసీ అధ్యక్షునిగా ఎన్నికైన బీసీ బిడ్డ, తెలంగాణ ఉద్యమ కారుడు పున్నా కైలాష్ నేత కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందనీ తెలిపారు.బిసి బిడ్డను డిసిసి అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ



నియమించినందుకు ఓయూ జేఏసీ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపి, రాష్ట్రం కోసం పోరాటం చేసాడనీ, అదే ఉద్యమ పంథాలో 2014 లో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినపటినుంచి పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతను నెరవేరుస్తూ అన్ని ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం వివిధ హోదాల్లో పని చేశాడన్నారు. మునుగోడు నియోజకవర్గం నుంచి 2014 నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగ పడ్డా మొక్కవోని దీక్ష తో రేవంత్ అన్న పిసిసి అయినప్పటి నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తేవడానికి అహర్నిశలు శ్రమించాడన్నారు.

నీకు బీసీ ల ఓట్లు అవసరం లేదా? ఎన్ని ఏండ్లు అయినా రెడ్డిలే వుండాలా ఒక బీసీ నాయకునిగా ఎదగనీయవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు నువ్వు ఇచ్చే మర్యాద ఇదేనా...మీరు ఎన్ని సార్లు వ్యక్తిగతంగా తిట్టుకున్నా క్రమశిక్షణ చర్యలు ఉండవు కానీ ఒక బీసీ బిడ్డ బీసీల హక్కుల కోసం పోరాడితే అక్కసు వెళ్లగగ్గుతవా? నాలుగు సంవత్సరాల క్రితం వీడియోని ఇప్పుడు బయటపెట్టి వైరల్ చేసి మానసికంగా రాజకీయంగా బధనం చేయడానికి నీచ రాజకీయం చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఓయూ జెఏసి పున్న కైలాస కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. రాబోయే రోజులలో ఏ ఎలక్షన్లో నువ్వు పోటీ చేసిన బీసీలమంతా ఏకమై నిన్ను హోటల్ కాల్ చేస్తామని అన్నారు. ఇప్పటికైనా బీసీల మీద నీ కక్షపూరిత రాజకీయాలు పక్కకు పెట్టి పున్నా కైలాస నేతకు సంపూర్ణ మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

### ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలు పెంచిన కేంద్ర ప్రభుత్వంపై నిరసన ధర్నా..

### సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జీ ఎం ఆఫీస్ ముందు ధర్నా




పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే) గోదావరిఖని: ఈ దేశ కార్మికులను కట్టు బానిసలుగా మార్చుకునే విధంగా ఈ దేశంలో ఉన్నటువంటి బడా కార్పొరేట్ వ్యవస్థలకు పూర్తి అనుమతులు ఇచ్చే విధంగా ఉన్న 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్ జీ వన్. జీ ఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎస్ ఓ టు. జీ ఎం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా HMS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, IFTU రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, SGLBKS (AIFTU) రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు TNTUC రాష్ట్ర నాయకులు దామోదర్ రెడ్డి, IFTU రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్.లు మాట్లాడుతూ.. భారతదేశ కార్మికవర్గనికి మేలు చేయలేని 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టుగా ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవహార శైలి ఉందని ఎద్దేవా చేశారు.బడా కార్పొరేట్ కంపెనీలకు మేల్ చేసే ఈ లేబర్ కోడ్ లు ఉన్నాయని, మతోన్మాద బిజెపి ప్రభుత్వం, దేశ కార్మిక వర్గంపై కనీసం సవితి తల్లి ప్రేమను కూడా చూపటం లేదని,అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా సాధించుకున్నటువంటి హక్కులను కాలరాస్తున్నారని,ఒకవైపు 8 గంటల పనిదినం కావాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే మరో వైపు 12 గంటల వరకు కార్మికులతో పని చేపించుకునే విధంగా యాజమాన్యానికి పూర్తి హక్కులు కల్పిస్తున్నట్టుగా 4 లేబర్ కోడ్ లను తీసుకోని రావటం అంటే కార్మిక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా ఉండని వరున్నారు.ఇకనైనా కార్మిక ప్రయోజనాల కోసం పాలకులు ఆలోచించాలని,4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ,లేని పక్షంలో కార్మిక వర్గాన్ని సమీకరించి మిలిట్ అండ్ పోరాడాలి కూడా సిద్ధం అవుతామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు సారయ్య, దావూ రమేష్,ఈ నరేష్, రత్న కుమార్, కొండి శ్రీనివాస్,గుండేటి మల్లేశం, ఎం కొమరయ్య ఎస్ ప్రసాద్, రామచందర్,రాయపోచం, సంతోష్ ,మల్లేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవ పంచాయతీలకు రూ.20 లక్షల నజరానా

### ఏకగ్రీవాలపై దృష్టి సారించండి

### కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి పిలుపు

తిమ్మాపూర్, నవంబర్ 26(వాయిస్ టుడే):వచ్చే నెల రెండో విడుతలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యే పంచాయతీల అభివృద్ధికి రూ.20 లక్షలు ప్రోత్సాహంగా అందజేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు.ఎల్ఎండీ కాలనీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలపైననే దృష్టి సారించాలని ఆయన కోరారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తానని,ఆ నిధులతో ఆయా గ్రామాలకు అవసరమైన పనులు చేపట్టవచ్చున్నారు.మెజార్టీ సంఖ్యలో సర్పంచులుగా గెలిపించుకోవడం ద్వారా పంచాయతీలపై పట్టు సాధించాలన్నారు.పంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని,సర్పంచులుగా మనవారిని గెలిపించుకోవడానికి అందరూ కష్టపడి పని చేయాలన్నారు. ఎన్నికలంటేనే ప్రత్యర్థులతో పోటపడటమని,అలాంటప్పుడు గెలుపు అవకాశాలు ఉన్నవారిని మాత్రమే పోటీకి నిలపాలే తప్ప అందరూ పోటీపడకూడదన్నారు. ఎన్నికల సమీపంలో ఉన్నందున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో ఏమాత్రం జాప్యం జరగొద్దని,అందరి సమన్వయంతో అభ్యర్థుల జాబితా ఖరారు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, శంకపట్నం మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటకుంటే ప్రతిపక్షాల ముందు పలచనవుతామన్నారు.పంచాయతీ ఎన్నికల్లో గెలుపు మనందరి లక్ష్యం కావాలన్నారు.అభ్యర్థుల ఎంపిక విషయంలో వివాదాలకు తావివ్వొద్దన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాణ గౌడ్,ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్, నందగిరి రవీంద్రచారి, బండారి రమేశ్, ముక్కిస రత్నాకర్ రావు,కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, బి.రాఘవరెడ్డి,మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి,గుడిసె అయిలయ్య యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, బండారి తిరుపతి,గట్టు తిరుపతి, చింతిరెడ్డి పద్మ,మొలంగూరి సదానందం,నేరెళ్ల సంతోష్,ఎగ్గని రమేశ్,రాయిని రమేశ్,గాజుల శ్రీనివాస్,మహేశ్,పవన్ కుమార్, జంపయ్య,దశరథం పాల్గొన్నారు.

## మరణించిన లక్ష్మి ఇద్దరి జీవితాల్లో వెలుగునిచ్చింది..!




పెద్దపల్లి జిల్లా: నవంబర్. 26 (వాయిస్ టుడే) గోదావరిఖని: పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండల్ ఆదర్శనగర్ లో నివసించే కలవేని లక్ష్మి నిన్న రాత్రి మృతి. కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. పుట్టెడు దుఃఖంలో కూడా స్పందించి అమ్మ నేత్రాలను దానం చేయడానికి కొడుకు కరుణాకర్, కూతురు నవ్య, అల్లుడు ఓదేలు అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు- కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, కమాన్పూర్ లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయకుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి ,పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కమాన్పూర్ మండల అధ్యక్షులు నరసింహ చారికాలనీ పట్టణ అధ్యక్షులు అనంతరాములు , అభినందించారు.

## తండ్రి నేత్రాలు దానం చేసిన సినిమా డైరెక్టర్ ఇద్దరు అంధులకు చూపు

### మరణించిన కిష్టయ్య నేత్రదానం చేసిన కుమారులు సంపత్ నంది (సినీ డైరెక్టర్) రమేష్, కుటుంబ సభ్యులు

### అభినందనలు తెలిపిన ఓదెల మాజీ సర్పంచ్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...



పెద్దపల్లి జిల్లా నవంబర్. 26 (వాయిస్ టుడే) గోదావరిఖని: ఓదెల నివాసి నంది కిష్టయ్య అనారోగ్యంతో ఈ బుధవారం రోజు మరణించగా నేత్రదానం గురించి వంగ రాయమల్లు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో, డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో LVP టెక్నీషియన్ గాజుల సతీశ్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య ప్రమీల,కుమారులు సంపత్ నంది (ప్రముఖ సినీ టాలీవుడ్ డైరెక్టర్) రమేష్ నంది, కుమార్తెలు స్వరూప, శిరీషలకు, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాత%శీ%మల్లేశం , కొంద్ర వేణు,అల్లం సతీష్, మేరుగు సారంగం, జీడి నవీన్ మరియు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి , ముఖ్య సలహాదారులు రమేష్ ప్రచార కార్యదర్శి వాసు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# కరీంనగర్ కార్పొరేషన్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వైద్యుల అంజన్ కుమార్



కరీంనగర్,నవంబర్ 26(వాయిస్ టుడే):కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా వైద్యుల అంజన్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్రంలోని 36 జిల్లాలకు నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా నేడు నన్ను కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమిస్తూ అవకాశం కల్పించిన జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,రాష్ట్ర కాంగ్రెస్ రథసారథి మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ముఖ్యంగా ఎన్.ఎస్.యు.ఐ నుండి నా రాజకీయ ఎదుగుదలకు సహకరించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం,ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రతినిత్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులకు, ఇతర కార్పొరేషన్ చైర్మన్ లకు ముఖ్య నేతలకు,డిసిసి అధ్యక్షులు పదవి అభిప్రాయ సేకరణలో భాగంగా నాకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, పాదాభివందనాలు చేస్తున్నానని, కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలతో ఏకమై సమన్వయంతో పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, సిరాజ్ హుస్సేన్, మడుపు మోహన్, చర్ల పద్మ, బోనాల శ్రీనివాస్, లింగంపల్లి బాబు,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,కంకణాల అనిల్ కుమార్ గుప్తా,రోళ్ళ సతీష్,అబ్దుల్ రెహమాన్,కామ్ రెడ్డి రామ్ రెడ్డి, సాయిని తిరుపతి,చారగొండ బుచ్చిరెడ్డి,సరిల్ల ప్రసాద్,మల్లికార్జున రాజేందర్,ఆకుల ప్రకాష్,గంట కళ్యాణి శ్రీనివాస్,పడిశెట్టి భూమయ్య, ఇమ్రాన్, అమీర్, ఆసిఫ్,చింతల కిషన్, ముద్దసాని క్రాంతి,ఇమ్రాన్ ఘని, సిరిపురం మనోజ్,గంధకల్పన, వసీం, సర్వర్, సలీముద్దీన్, శ్రీరామల కిషన్, ఖదీర్,ఆవాలు లత,గంధ కల్పన,జాఫర్, సోహెల్, సికిందర్, సిరికొండ శివప్రసాద్,మీసా రమాదేవి, ఖదీర్, చోటు, మమత,హాజీ,హసీనా, వీర దేవేందర్,శి ల్ప, కొండా హరీష్ పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన సంఘటనలో సి ఐ కానిస్టేబుల్ సస్పెండ్



వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 26 : ఇటీవల మామూనూరు పోలీస్ స్టేషన్ నుండి కంట్రోల్ రూమ్ కు బదిలీ అయిన స్పెక్టర్ ఓ. రమేష్ తో పాటు, మామూనూర్ కానిస్టేబుల్ జి. రఘును సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన ఇరువురు మామూనూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సమయంలో వీరిపై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావడంతో పాటు వచ్చిన ఆరోపణలు నిర్ధారణ కావడం సీపీ వీరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆర్టీసీ డ్రైవర్ పై దాడికి పాల్పడ్డ ఇద్దరు యువకుల అరెస్ట్




నర్సంపేట ( వాయిస్ టుడే ) నవంబర్ 26 : నర్సంపేటలో ఆర్టీసీ డిపో పని చేస్తున్న డ్రైవర్-కమ్-కండక్టర్ చీకటి వెంకటయ్యపై దాడి చేసిన ఇద్దరు యువకులను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వెళ్తున్న బస్సులో ప్రయాణిస్తూ స్టేజీ వద్ద దిగమని సూచించిన డ్రైవర్ పై దొంతి రాంరెడ్డి, దొంతి లక్ష్మారెడ్డిలు మద్యం మత్తులో దాడికి పాల్పడ్డారు.దాడి చేసిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వివరించారు.




## క్రమశిక్షణకు కేరాఫ్ ఎన్సిసి

కరీంనగర్,నవంబర్ 26(వాయిస్ టుడే):9వ తెలంగాణ బెటాలియన్ ఎన్సిసి కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ శిబిరంలో కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఏ కే జయంత పాల్గొని మాట్లాడుతూ యువతలో ఎన్సిసి శిక్షణ వల్ల విద్యార్థి స్థాయిలోనే ఆర్మీ అధికారులతో భారత ఆర్మీకి సంబంధించిన అంశాలను పాఠ్యాంశాలుగా నేర్చుకొనుటకు సదవకాశం కలుగుతుందని తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఫైరింగ్ లో జూనియర్ డివిజన్ మరియు సీనియర్ డివిజన్ క్యాడెట్లు ప్రతి క్యాడేటు ఐదు రౌండ్లు పాల్గొన్నట్లు తెలిపారు.సాధారణ డ్రిల్ మరియు వెపన్ డ్రిల్,ఎఫ్సిబిసి,జాతీయ సమైక్యత అంశాలపై ప్రత్యేక శిక్షణలో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ వీకే కృష్ణ,సుబేధార్ మేజర్ సూర్యప్రసాద్ ఆర్మీ అధికారులు,ఏ ఎన్ వో లు,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది

### మాజీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్,నవంబర్ 26(వాయిస్ టుడే):రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా వారు ఇచ్చిన హామీలను ఎండగడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజల మధ్యలోకి వెళ్లి ప్రజలకు వివరించి భారతీయ జనతా పార్టీ తయారుచేసిన కరపత్రాల పంపిణీ మరియు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఎన్నికల హామీలన్నీ కూడా తుంగలో తొక్కిందని అన్నారు. మహిళా సోదరమణులకు ఇస్తామన్న నెలకు 2500 రూపాయలు కానీ, వృద్ధులకు వికలాంగులకు ఇస్తాము అన్న పెన్షన్ 2000 నుంచి 4000 మరియు 3000 నుంచి 6000 ఇస్తామన్నా విషయంలో గానీ ఇవ్వలేదని అన్నారు. ప్రతి చదువుకునే మహిళా విద్యార్థులకు ఇస్తామన్న స్కూటీలు గానీ,మిగతా ఏ హామీలు కూడా నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు.ఏ సందర్భం వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ సరైన బుద్ధి చెప్పే విధంగా ప్రజలు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొంతల ప్రవీణ్,ఉపేందర్, పండుగ నాగరాజు,శ్రీనివాస్ గాంధీ,రాజ్ ప్రభాకర్,కుంభం అనిల్,హమీద్,బాలు, బీమారి సత్యం,శ్రీకాంత్,మేకల కిరణ్,మహేందర్ పాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్తం

**రేవంత్ సర్కార్ బీసీలను మోసం చేస్తుందన్న టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా**

కరీంనగర్,నవంబర్ 26(వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని హామి ఇచ్చి పాత పద్దతిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెళుతున్న కారణంగా కరీంనగర్ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల సత్తా చాటుతమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.జనరల్ స్థానాలలో ఎస్సి ఎస్టీ బిసి మైనారిటీ లను మా పార్టీ నుండి నిలబెట్టి అగ్రవర్ణ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడిస్తామని తెలియజేసారు.రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీసీ ప్రజానీకానికి పిలుపునిచ్చిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్టేట్ సెక్రెటరీ అఖిల్ పాషా హెచ్చరించారు. బీసీలను వరుసగా మోసం చేస్తూ, బలహీనమైన జీవోలను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఢిల్లీలో ధర్నాలు అంటూ బీసీల సమయం వృథా చేస్తూ ఢిల్లీకి అఖిలపక్ష నాయకులను తీసుకుపోకుండా బీసీలకు రాజకీయ అవకాశాలు రాకుండ,లేకుండ చేస్తూ గతంలో ఉన్న 20శాతంను 17 శాతం కుదించిన కాంగ్రెస్ సర్కార్ కు బుద్ధి చెప్పాలని,ఆ జీవోలను గవర్నర్ వద్దనే పెండింగ్ లో ఉండేలా చూసిన బీజేపీ పార్టీ ఆ రెండింటికి మద్దతుగా నిలిచి మౌనం పాటించిన పార్టీలను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో చిత్తు చిత్తుగా ఓడగోట్టాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ,జిల్లా కార్యదర్శి చాంద్ పాషా,జిల్లా మహిళ అధ్యక్షులు విజయలక్ష్మి,టౌన్ ప్రెసిడెంట్ అర్షత్, ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్,యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్,టీఆర్పీ నాయకులు వాజిత్,గంగిపెల్లి సత్తిష్, జాబిర్ అలీ,ఇశ్రత్,అంకుష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మహబూబ్ పాల్గొన్నారు.



## అడవిలో చెట్లు నరికిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**- నరికిన చెట్ల విలువ 1,82,494**

రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ అటవీ రేంజ్ అధికారి కార్యాలయం లో అటవీ అధికారి తారి భూమేష్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఇట్టి అయన మాట్లాడుతు బోర్నపల్లి అటవీ ప్రాతంలో కంపార్ట్ మెంట్ నెంబర్ 517 బోర్నపల్లి సౌత్ బిట్ చింతలూరు సెక్షన్ పరిధిలో ఆరు బలమైన టేకు చెట్లు అక్రమంగా నరికి కలప తరలించడం జరిగింది గత మూడునెలల క్రితం కూడ ఇటు కేసు నమోదు కావడం జరిగింది అయితే ఇట్టి రెండు చెట్లను నరికి అక్రమంగా తరలించిన విధానం ఒకేలా ఉండడంతో ప్రత్యేక విచారణ చెయ్యాలనే ఉద్యేశంతో జన్నారం అటవీ డివిజన్ లో కేటీఆర్ సర్కిల్ లో డాగ్ స్కడ్ టీం ను రప్పించి చెట్లు నరికిన చోట ప్రత్యేక తనిఖీ నిర్వహించగా బోర్నపల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తులను డాగ్ స్కాడ్ బృదం గుర్తించి దాని ప్రాకారం ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారణ చెయ్యగా ప్రాథమిక విచారణ చేసి అటవీ చట్టాన్ని అనుసరించి వారిపై కేసునమోదు చెసి దర్యాప్తు చేస్తున్నాం అని వీరి చెట్లను నరికి తరలించిన కలప 182494 రూపాయలుగా తేల్చడం జరిగిందని అందులో కొంత దొరకని కలప ఉండగా మరికొంత రికవరీ చేసిన కలప ఉంది మిస్సింగ్ కలప విలువ 90215 రికవరీ చేసిన కలప విలువ 92279 చాల విలువైన మొక్కలు ఇవి అక్రమంగా చెట్లు నరకడం మరియు అటవీ జంతువులు హిసించి లాంటి నేరాలు చేసిన కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఆయనతో పాటు డిప్యూటీ రేంజ్ అధికారి పద్మ ,సెక్షన్ అధికారి మల్లన్న విజయ్ కుమార్ ,బిట్ అధికారి రత్నాకర్ వాచర్ బాపురావు డాగ్ స్కాడ్ అధికారి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

నాగార్జునసాగర్ నవంబర్ 26 వాయిస్ టుడే ప్రతినిధి : నాగార్జునసాగర్ నందికొండ పట్టణంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అలుపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో 76వ భారత రాజ్యాంగ వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా నాగార్జునసాగర్ ఎస్సీ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు అలుపురి శీను హిల్ కాలనీ బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేది కేవలం చట్టాలకు మాత్రమే కాదు,అది దేశంలో సామాజిక న్యాయం సమానత్వం,స్వేచ్ఛ మరియు స్థాపించడానికి డాక్టర్ అంబేద్కర్ ప్రత్యేక కృషి చేశారు,అని అన్నారు ఈ కార్యక్రమంలో దాసు,కిషోర్ కుమార్, కీస్పాల్,లక్ష్మయ్య,వర్షిత.తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంతోనే ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్,నవంబర్ 26(వాయిస్ టుడే): భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్.సి. సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆరెపల్లి మోహన్,అరుణ్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ 26 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అంకితం చేసి అమలు చేసిన రోజు మరియు జాతీయ న్యాయ దినోత్సవంగా కూడా పేర్కొంటారు.ఈ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంతో పాటు దేశ ప్రజలకు హక్కులు కల్పించే ఉద్దేశంతో రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టడం వెనుక వారికి ఉన్న ఆలోచన విధానాన్ని గౌరవిస్తూ అంతటి మేధావులు భారతదేశంలో పుట్టడం పట్ల మనమంతా గర్వపడాలని,భవిష్యత్ తరాలకు భారత రాజ్యాంగ విలువలను దాని గొప్పదనాన్ని చాటి చెప్పవలసిన అవసరం ఉండగా,నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అనగదొక్కే ప్రయత్నం చేస్తుంది.పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన సంస్కృతి బిజెపి నేతల్లో ఉంది,రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నాటి నుండి నేటి వరకు రాజ్యాంగ పరిరక్షణ,దాని అమలు కొనసాగుతుందని,రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగపరమైన హక్కులు సమానత్వంలో విషయంలో మెరుగైన పరిపాలన అందించగలుగుతామని అన్నారు.ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, సిరాజ్ హుస్సేన్,శ్రావణ్ నాయక్, వెన్నం రజిత రెడ్డి,అహమ్మద్ అలీ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కర్ర రాజశేఖర్, కలువల రామచందర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా,ఆకుల ప్రకాష్,నిహాల్,వసీం,ఆకుల నరసయ్య,కోటగిరి భూమా గౌడ్, దన్నసింగ్,ఇమ్రాన్,బాసెట్టి కిషన్, రోళ్ళసతీష్, శ్రీరాముల కిషన్, సోహెల్,జీడి రమేష్,బత్తుల రాజకుమార్, గాలి అనిల్ కుమార్, రాచర్ల పద్మ,సాయికృష్ణ,మంద మహేష్, ఈశ్వరి,దీకొండ శేఖర్,బషీర్, సరిల్లా రతన్ రాజు,తంగేళ్ల కిరణ్, కలీం,దండి రవి,శివప్రసాద్, మహమ్మద్ గౌస్ పాషా,అక్బర్ పాల్గొన్నారు.



## 2015 నుండి ప్రతి ఏటా రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్)

**రాజ్యాంగం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

కరీంనగర్,నవంబర్ 26(వాయిస్ టుడే) భారత రాజ్యాంగం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని, రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో రాజ్యాంగ సంవిధాన్ దివస్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడుతూ నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. రాజ్యాంగ జ్ఞాపకార్థం,దేశం యొక్క ప్రజా స్వామ్య విలువలు,న్యాయం ,సమానత్వం, స్వేచ్ఛను గుర్తు చేసుకోవడం తోపాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి రాజ్యాంగ రూపశిల్పుల సహకారాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. భారత రాజ్యాంగం 1950 నవంబర్ 26 న అమలులోకి వచ్చిందని తెలిపారు.ప్రధానంగా రాజ్యాంగం కోసం అంబేద్కర్ చేసిన కృషికి నివాళులు అర్పించే రోజు అని చెప్పారు.రాజ్యాంగ రచనలో కీలక పాత్ర వహించిన భారతదేశపు మొట్టమొదటి న్యాయ మంత్రి డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ స్మారక చిహ్నంగా అక్టోబర్ 11, 2015 సంవత్సరంలో ముంబైలో సమానత్వ విగ్రహానికి ప్రధానమంత్రి మోడీ శంకుస్థాపన చేస్తూ ప్రకటన చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంవిధాన్ దివస్ రాజ్యాంగానికి అంగీకార దినంగా మాత్రమే కాకుండా ప్రతి భారతీయుడికి తమ హక్కులు, బాధ్యతలు,సమానత్వం గురించి తెలియజేసే అవకాశం కూడా ఇస్తుందన్నారు.ఈ ప్రోగ్రాంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, బిజెపి లీగల్ సెల్ అధ్యక్షులు కటకం శ్రవణ్,నాయకులు కిరణ్ సింగ్, అనిల్, సంపత్,ధీరజ్ రెడ్డి,భరత్,కనుకయ్య , రామాంజనేయులు,విశ్వప్రసాద్,దళిత మోర్చ నాయకులు జాడి బాల్ రెడ్డి,తాజా మాజీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, తిరుమల రెడ్డి పాల్గొన్నారు

## భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

**రాత్రిళ్లు మరింత పెరిగిన చలి తీవ్రత**

**ప్రజలు ఇళ్లకే పరిమితం,రోడ్లు నిర్మానుష్యం**



నాగార్జునసాగర్, నవంబర్ 26 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ హిల్‌కాలనీ,పైలన్ కాలనీలతో పాటు పరిసర గ్రామాలలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత భారీగా పెరిగింది.బుధవారం పట్టణంలో చలి కారణంగా పట్టణ ప్రజలు,ముఖ్యంగా వృద్ధులు,చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో ఉదయం,సాయంత్రం వేళల్లో చలిగాలుల ప్రభావం అధికంగా ఉంటోంది.సూర్యుడు వచ్చినప్పటికీ,చలి తీవ్రత తగ్గకపోవడం వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి సంకోచిస్తున్నారు. ఉదయం 9 గంటల వరకు కూడా రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు,నిత్యావ సరాలు చలి నుంచి ఉపశమనం కోసం ప్రజలు స్వెటర్లు,దుప్పట్లు,మరియు వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు.ముఖ్యంగా వ్యవసాయ కూలీలు,రోజువారీ పనులు చేసుకునేవారు చలి ప్రభావం వల్ల వేకువ జామున పనులకు వెళ్లడానికి కష్టపడుతున్నారు.పలుచోట్ల,ప్రజలు చలి మంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు.వాతావరణ మార్పుల దృష్ట్యా,వైద్యులు శ్వాసకోశ సంబంధిత సమస్యలు,జలుబు,దగ్గు వంటి అనారోగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,వెచ్చని ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే ప్రజలను నట్టేట ముంచేందుకు

**3 వందల కోట్లతో చెక్ డ్యాములు నిర్మాణం చేపడితే మూనాళ్ళ ముచ్చటగా మారాయి.**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం రోజున ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వోడితల ప్రణవ్,మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో కరీంనగర్ నుండి మంథని ముత్తారం వరకు నిర్మాణం చేపట్టిన 8 చెక్ డ్యాంలలో నాణ్యత లేక కూలిపోతుంటే బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని అన్నారు.వాగులపై చెక్ డ్యాములు నాణ్యత లేకుండా కట్టారని మంథని నుండి కరీంనగర్ వరకు నిర్మించిన చెక్ డ్యాములలో నాణ్యత లేదని డిజైన్ కరెక్టు లేదని మలహర్,మండలం నుండి శ్రీరాంపూర్,ముత్తారం,ఓదెల, సుల్తానాబాద్,కరీంనగర్ వరకు నిర్మించిన చెక్ డ్యాములు డిజైన్ చేసి కాంట్రాక్టు పిలిచి నిర్మాణం చేపట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అవి కూలిపోవడంతో బావా బామ్మర్దులు ఇద్దరు అబద్ధాలు నెత్తినెత్తుకొని రోజు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎనిమిది చెక్ డ్యాములు నిర్మాణం చేపడితే గుంపుల,తనుగుల, జమ్మికుంట మధ్యలో ఉన్న డ్యాం 2020లోనే కూలిపోయాయని అప్పుడు భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నది హరీష్ రావు కాదని అన్నారు.రైతుల కోసం కట్టింది కాదని కేవలం ఇసుక దొంగలుగా మారేందుకు బిఆర్ఎస్ వారేనని ఏంమానాలు చేశారని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ మండలం మీర్జాంపేట (పోచంపల్లి)లో నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ నాలుగు సంవత్సరాల క్రితమే కూలిపోయిందని పేర్కొన్నారు.రూపు నారాయణపేట, వీణవంక చెక్ డ్యాంలు సైతం కూలిపోయాయని పేర్కొన్నారు. మడక, మల్లారెడ్డిపల్లె లో ఉన్న చెక్ డాం కూలిపోయిందని సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి,నీరుకుల్ల, గొల్లపల్లి,ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి లోని వి సైతం కూలిపోయిందని పేర్కొన్నారు. సిరిసిల్లలో దళితులను కొట్టి జైలులో పెట్టించి ఇసుకను ఎత్తుకుపోయింది మీ కుటుంబమేనని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణం అద్భుతమని చెప్పుకుంటున్న మీరు టూరిజం ప్లాంట్ అంటూ చెప్పుకొచ్చారని అది ప్రస్తుతం కూలిపోయిందని పేర్కొన్నారు. చెక్ డాం పేల్చి వేశారని మీరు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని నిరూపించకుంటే హరీష్ రావు రాజకీయాల నుండి తప్పుకుంటావా అని సవాల్ విసిరారు. హుసేనియా వాగులో నిర్మించిన చెక్ డ్యాములు సైతం మూడు కూలిపోయాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న 2009 -14 లో గంగారం దగ్గర 14 కోట్లతో నిర్మాణం చేసిన చెక్ డాం ఎన్ని వరదలు వచ్చినా అలాగే ఉందని అన్నారు. 9 ఏళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని ప్రజలు అంతా గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కర్ర కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్,పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు,కర్ర రాజశేఖర్,ఆకుల నర్సన్న, గోపగాని సరయ్య గౌడ్,మూల ప్రేమ్ సాగర్,ఆళ్ల సుమన్ రెడ్డి పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ప్రశ్నించే ఆయుధం రాజ్యాంగం**

**ప్రముఖ కాలమిస్ట్బీ సంపతి రమేష్**

**గడప గడప కు రాజ్యాంగాన్ని చేర్చడమే లక్ష్యంగా భారత రాజ్యాంగ పుస్తక పంపిణీ : జింక శ్రీధర్**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సామాజిక రచయిత మరియు కాలమిస్ట్ సంపతి రమేష్ మహారాజ్ మాట్లాడుతూ రాజ్యాంగం అంటే ప్రకరణాలు, నిబంధనల సమాహారం మాత్రమే కాదు. ఇది నవీన నాగరికతకు నాంది పలికే ఒక సజీవ పత్రం. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దది. రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక అత్యున్నతమైన గ్రంథాన్ని మనకు అందించారు. భారత ప్రజల సంపూర్ణ ఆమోదం పొందడం, పౌరుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం నిలబడడం వల్ల ఇప్పటికి గొప్పగా వర్ధిల్లుతుంది. కోట్లాది ప్రజలకు విముక్తి కల్పించిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు విధేయతగా ఉండాలి. అణగారిన వర్గాల ప్రశ్నించే ఆయుధం రాజ్యాంగం. సమానత్వాన్ని అర్థం చేసుకోవాలంటే బాల్య దశ నుంచి రాజ్యాంగ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి. ప్రతి విద్యార్థి కూడా రాజ్యాంగ విలువలను తెలుసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజ్యాంగం పుస్తకాలను ఉచితంగా బహుకరిస్తున్న బహుజన సేన సంస్థను అభినందించారు. బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ నేటి సమాజం రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవడం కోసం ప్రతి గడపకు రాజ్యాంగం చేర్చాలనే లక్ష్యంగా గత రెండు సంవత్సరాల నుండి రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దేశ ప్రజలందరూ రాజ్యాంగం పై అవగాహన పెంచుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముసాయిదా కమిటీ చైర్మన్గా 284 కమిటీ సభ్యులతో రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిరంతరం శ్రమించి ప్రపంచంలో కెల్లా అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదూరి శ్రీకాంత్, అలువాల రాము, నేదూరి రాజు, ఎస్.కె ఫైజన్, ఎస్.కె అబ్దుల్ విక్రమ్ మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పురపాలక సంఘం కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం

రామకృష్ణాపూర్ నవంబర్ 26 (వాయిస్ టుడే)బీ క్యాతనపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ జి.రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కమిషనర్ రాజు మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపము, ప్రాముఖ్యతను భారతదేశ పౌరులందరూ విధిగా పాటిస్తూ దేశం యొక్క సమగ్రతను పెంపొందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ అండ్ రెవెన్యూ ఆఫీసర్ కే సతీష్ ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కార్మికులు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నంచందర్**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వర్యంలో సిరిసిల్ల, గణేష్ నగర్లోని పవర్ లూమ్ కార్మికులకు మనో వికాస సదస్సును ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నంచందర్ నిర్వహించినారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ పున్నంచందర్ మాట్లాడుతూ.. కార్మికులు మానసిక ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం వేగంగా మారుతున్న ప్రపంచంలో, పని బాధ్యతలు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితి పెరుగుతోందని అన్నారు. ఆరోగ్యం దెబ్బతింటే ఉత్పాదకత తగ్గిపోవడంతో పాటు కుటుంబ, ఆర్థిక సమస్యలు మరింత తీవ్రం అవుతాయని అన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు ఆరోగ్య సంరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవడం అత్యవసరం అని కార్మికులకు సూచించినారు. కార్మికుల్లో ఎక్కువగా మద్యపాన వ్యసనం, తంబాకు నమలడం, బీడీ, సిగరెట్ త్రాగడం లాంటి దురలవాట్లు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. దురలవాట్ల ద్వారానే అనేక శారీరక, మానసిక సమస్యలు వస్తున్నట్లు పేర్కొన్నారు. మెదడు, నరాల సమస్యలు, నిద్రలేమి, భయాలు, ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్, బ్లడ్ ప్రెషర్, డయాబెటిస్, క్యాన్సర్ లాంటి అనేక జీవన శైలి వ్యాధులు దురలవాట్ల ద్వారానే వస్తున్నట్లు కార్మికులకు వివరించారు. కార్మికులు రెగ్యులర్గా వైద్య పరీక్షలు చేసుకోవడం, మంచి ఆరోగ్యపు అలవాట్లను కల్గి వుండడం, పోషకాహారం, తగినంత విశ్రాంతి మరియు మానసిక ఆరోగ్య సేవలు పొందటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. అలసట, ఒత్తిడి, మానసిక వ్యాధులు వంటి సమస్యలను ముందే గుర్తించి నివారించేందుకు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని అన్నారు. కాబట్టి “ఆరోగ్యం మొదటి ప్రాధాన్యత” కావాలనే సందేశాన్ని ప్రతి కార్మికుడు అందుకోవాలని కోరారు. మానసిక సమస్యల నుండి బయటపడేందుకు మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్, ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత, బూర శ్రీమతి, కొండ ఉమ మరియు కార్మికులు పాల్గొన్నారు.




## ఏరియాలో రాజ్యాంగ దినోత్సవం-2025

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 26: భారత ప్రభుత్వ ఆదేశానుసారం బుధవారంన రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయం నందు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ 26.11.2015 నుంచి ఏటేటా బుధవారం న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీ గా వస్తుంది అని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 26.01.1950 అయినా రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది బుధవారం న తెలిపారు. ఈ యొక్క రాజ్యాంగ ఫలాలను భారత పౌరులమయిన మన అందరమూ స్వేచ్ఛగా పొందుతూతున్నామని, ప్రతి ఒక్కరు ఉత్తమ పౌరులుగా జీవించాలని అన్నారు.

ఈ సంధర్భముగా డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, రాజ్యాంగం యొక్క ప్రవేశిక స్వరూపాన్ని చదివి వినిపించారు. అదేవిధముగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు ఉద్యోగులతో కలిసి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిఎం తో పాటు ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, కొత్తగూడెం ఏరియా ఎఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా రక్షణ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, ఎస్.ఓ.ఎం ఎన్విరాన్మెంట్ టి. సత్యనారాయణ అన్ని శాఖల అధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంధి పాల్గొన్నారు.




## 1టౌన్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన డిఎస్పీ రెహమాన్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 26: కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ బుధవారం వన్టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను డిఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఎస్సైలు రాకేష్,విజయ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఓ.సి ఫేజ్-2 విస్తరణ వలన రామకృష్ణాపూర్కు ఉజ్వల భవిష్యత్తు: జి.ఎం



రామకృష్ణాపూర్ నవంబర్ 26 (వాయిస్ టుడే): ఓ.సి ఫేజ్-2 విస్తరణ వలన రామకృష్ణపూర్ పట్టణానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ అన్నారు. బుధవారం ఆర్కె. పి ఓ.సి కార్యాలయంలో డిసెంబర్ 3న ఓ.సి ఫేజ్-2 ప్రజాభిప్రాయ సేకరణ ఉన్నందున ప్రెస్ అండ్ మీడియా వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఓ.సి జీవితకాలం 18 సంవత్సరాలు ఉంటుందని.స్థానికులకే కాంట్రాక్ట్ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు స్థానిక ప్రజలంతా పబ్లిక్ ఇయర్ రింగ్ లో పాల్గొని వారి అభిప్రాయాలు తెలియజేయాలన్నారు. వచ్చే ఏడాది కల్లా బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలాచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ 2 జిఎం జి.ఎల్ ప్రసాద్, డీజీఎం సిహెచ్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ రవికుమార్, ఆర్కే.పీ ఓసి మేనేజర్ పంకజ్ సింగ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ - బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన దొంగ హామీలు

**సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్**

**ఇంటింటికి కరపత్రాల పంపిణీ.. సంతకాల సేకరణ**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, గౌరవ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రజలకు పంపించిన కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కర పత్రాల ద్వారా కాంగ్రెస్ – బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన దొంగ హామీలు, అమల్లో పెట్టని సంక్షేమ వాగ్దానాలు, ప్రజలను తప్పుదారి పట్టించిన విధానాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందించి, ప్రజల నుండి సంతకాలు సేకరించాలని బండి సంజయ్ సూచించారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం పెంచడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుంది. సిరిసిల్ల లో ప్రతి కార్యకర్త చురుకగా పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడం రవి, వడ్నాల శేఖర్, అభి,రామారావు, కొంపెల్లి విజయ్ కుమార్ ,ప్రవీణ్, మహిళా మోర్చా నాయకురాలు కౌసల్య, లతా, రేఖ, పద్మ ,తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సమరంకు మండల కాంగ్రెస్ సిద్ధం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ, తంగళ్ళపల్లి మండలంలోని ప్రతి గ్రామం పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన అందిస్తున్న తరుణంలో ప్రతి సంక్షేమ పథకాన్ని అభివృద్ధి పలాలను ప్రజలకు వివరిస్తూ గత ప్రభుత్వం చేసిన దోపిడీని అహంకార పోరీత పాలనను ఎండగడుతూ గడపగడపకు ప్రచారం చేసి ప్రతి గ్రామపంచాయతీలో రిజర్వేషన్ల ప్రకారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వివిధ విభాగాల అధ్యక్షులు. కార్యదర్శులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేరుకొన్నారు.వేములవాడ పట్టణంలోని SRR గార్డెన్స్లో వేములవాడ నియోజకర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించగ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చాలని పిలుపునిచ్చారు..

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 27 నవంబరు 2025

# భారత రాజ్యాంగం అత్యున్నతమైనది

## న్యాయమూర్తులు మారుతి ప్రసాద్ ఆయేషా సరీనా



హుజూర్ నగర్ నవంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి) : ప్రపంచ దేశాలలోని అన్ని రాజ్యాంగాలలో కెల్లా భారత రాజ్యాంగం సుదీర్ఘమైనదనీ, అత్యున్నతమైనదనీ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో వారు కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 వ తేదీన ఆమోదించబడిన సందర్భంగా ఈరోజును న్యాయ దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు. 1612 వ సంవత్సరంలో ఆంగ్లేయులు భారత్ లోని సూరత్ ప్రాంతానికి చేరుకొని అక్కడ తమ వర్తకాన్ని ప్రారంభించి కాలక్రమేనా దేశవ్యాప్తంగా వారి వ్యాపారాన్ని విస్తరింప చేసుకొని 1857లో సిపాయిల తిరుగుబాటు తర్వాత భారత దేశ పాలన వ్యవహారాలలో జోక్యం చేసుకొని యావత్ భారతదేశాన్ని తమ ఆధీనంలోనికి తెచ్చుకున్నారని న్యాయమూర్తులు తెలిపారు. అప్పటినుండి ఆంగ్లేయులు తమకు అనుకూలంగా చట్టాలను తయారు చేసుకొని భారతీయులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా దేశ యావత్తు సంపదను దోచుకొని తమ దేశానికి తరలించారని పేర్కొన్నారు. తదుపరి జరిగిన భారత స్వాతంత్ర సంగ్రామం లో త్యాగధనుల కృషి ఫలితంగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూల్చివేసి భారతానికి స్వాతంత్ర్య ఫలితాలు అందించారని న్యాయమూర్తులు స్వాతంత్ర్య సమరయోధులను కొనియాడారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత భారత రాజ్యాంగ రూపకల్పన కొరకు కమిటీని ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నియమించి ఆ కమిటీ రూపొందించిన సుదీర్ఘమైన, లిఖితపూర్వకమైన ప్రపంచ దేశాలలోని ఇతర రాజ్యాంగాలలోకెల్లా మేటి అయిన రాజ్యాంగాన్ని నవంబర్ 26వ తేదీన ఆమోదించారని వారు గుర్తు చేశారు. భిన్నత్వంలో ఏకత్వం, ఉమ్మడి పౌరసత్వం, సార్వభౌమాధికార, గణతంత్ర, లౌకిక, సామ్యవాదం లాంటి అత్యున్నత మైన లక్షణాలు భారత రాజ్యాంగంలో రూపొందించబడ్డాయన్నారు. కానీ కొన్ని పరిస్థితుల మూలంగా రాజ్యాంగాన్ని అమలు చేయడంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదని వారు పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ చట్టానికి లోబడి శాంతియుతంగా సామరస్యపూర్వకంగా తమ జీవనాన్ని కొనసాగించాలని న్యాయమూర్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చనగాని యాదగిరి, కాల్వ శ్రీనివాసరావు, షేక్ సైదా హుస్సేన్, భూక్య నాగేశ్వరరావు, కీతా వెంకటేశ్వర్లు, బానోతు శంకర నాయక్, జక్కుల వీరయ్య, మీసాల అంజయ్య, నాగరాజు నాయక్, బుడిగ నరేష్, నారాయణరెడ్డి, తదితర జూనియర్, సీనియర్ న్యాయవాదులు, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం ఒక మహెూన్నత గ్రంథం

### మెటుపల్లి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి నవంబర్ 26: బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల్ లీగల్ సర్వీసేస్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి న్యాయ దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అనేక దేశాల రాజ్యాంగాల్ని అధ్యయనం చేసిన అనంతరం రూపొందించుకున్న గొప్ప రాజ్యాంగం మనది అని అన్నారు. భారత రాజ్యాంగం వలనే, దేశంలో భిన్న మతాలు,కులాలు, సంస్కృతులు కలిసి ఉన్నాయని అన్నారు. అనంతరం న్యాయవాదుల చేత వారు రాజ్యాంగం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.ప్రణయ్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,జాయింట్ కార్యదర్శి గజేల్లి రాందాస్,క్రీడా,సాంస్కృతిక కార్యదర్శులు బిగుల్లా శంకర్, మెడిచెల్మల సుమలత, మన్నె గంగాధర్,గజభీంకర్ వెంకటేష్, గురిజెల గోపి మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగం దినోత్సవం వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా నవంబర్.26 : జడ్చర్ల బీబి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగం రూపశిల్పి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి, భారత రాజ్యాంగ ప్రవేశికను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి సుకన్య, మరియు అధ్యాపకులు చదివారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి సుకన్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత విస్తృతమైన, సమగ్రమైన మరియు ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచిన రాజ్యాంగాలలో ఒకటి అని ,1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఈ రాజ్యాంగాన్ని ఆమోదించింది. 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చిందనీ ,అప్పటి నుంచి 2025 వరకు, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మహత్తర విలువలను కాపాడుతూ 76 సంవత్సరాల ప్రయాణాన్నివిజయవంతంగా పూర్తిచేసుకుందనీ పేర్కొన్నారు.భారత రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. ఆయనను రాజ్యాంగ శిల్పి"గా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి సుకన్య, అకడమిక్ కో ఆర్డినేటర్ రాఘవేంద్ర రెడ్డి, యన్ ఎస్ ఎస్ అధికారి మాధురి, అధ్యాపకులు శ్రీనివాసులు,పుష్పలత, నర్సింలు, నరసింహ రావు,నంద కిషోర్, నాగలక్ష్మి, లత,రజినీ, పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన

### అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలకు సుభిక్షం కలగాలి

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్-26 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం శాస్త్రినగర్ లోని సాయిరి మహేందర్ పద్మ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు, ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అయ్యప్ప స్వామి భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీల హక్కుల సాధన కోసం సమగ్రమైన పోరాటం అవసరం



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్-26 వాయిస్ టుడే: బీసీల హక్కుల సాధనకు కృషి చేయాలని తెలంగాణ బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉష సూచించారు. బుధవారం సుల్తానాబాద్ లో బీసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం సుల్తానాబాద్ బిసి జేఏసీ మండల కన్వీనర్ గా బొంతకుంట పల్లి మాజీ సర్పంచ్ ఆసరి రాజయ్య యాదవ్, ను నియమించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్న రమేష్, పెద్దపెల్లి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు నల్లబెల్లి శంకర్, తదితరులు ఉన్నారు..



## సిరిసిల్ల ఆటో నగర్‌లో ప్రమాదాలు.. అడ్డంకులు తొలగించాలని బిజెపి డిమాండ్

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 26 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆటోనగర్ లో రోడ్డుకు ఇరువైపులా జెసిబి లు, ఆటోలు, లారీలు,ఫుట్ పాత్ లపై బట్టల దుకాణాలు, ఇతర వాహనాలు నిలపడం వలన ఈ మధ్య చాలా ప్రమాదాలు జరిగినవి. ఈరోజు ఆటో వచ్చి స్కూటీ వాహనదారుని ఢీ కొట్టింది. స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదవశాత్తు ఏమి జరగలేదు. రాంగ్ రూట్ ప్రయాణాల వలన ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఆటోనగర్ లోని రోడ్డుకు ఇరువైపులా ఉన్నటు వంటి వాహనాల పై తగు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని బిజెపి నాయకులు కొంపెల్లి విజయ్ కుమార్, పండుగ రవి శేఖర్, రాకం రాజేష్, రమేష్, ఉపేందర్, వివేకనంద, స్థానిక మెకానికులు, ఆటోనగర్ వాసులు, అన్నారు




## కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ ఏర్పాటు

### ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.

### కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 233 1495.

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 26 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్, మీడియా సెంటర్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 24 గంటలు పని చేసే కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను పరిశీలించారు. అధికారులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. మీడియా లో ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని చెప్పారు. ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 1800 233 1495 అందుబాటులో ఫోన్ చేసి చెప్పవచ్చని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ శర్ఫుద్దిన్, ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో ప్రతిఫలించిన విలువలను కాపాడుతూ, దేశ అభ్యున్నతికి కట్టుబడి ముందుకు సాగుదాం

## బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 26: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులర్పించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26న దేశమంతట రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటాము దీన్నే సమ్మిదాన్ దివాస్ అని కూడా అంటారు. ఇదే రోజున జాతీయ చట్ట దినోత్సవాన్ని జరుపుకుంటాం 76 ఏళ్ల భారత రాజ్యాంగం మన ప్రజాస్వామ్యానికి, జాతీయ ఐక్యతకు పునాదిగా నిలిచింది. దేశ ప్రజాస్వామ్యానికి దృఢమైన పునాది వేసిన మన రాజ్యాంగం మన హక్కులు, బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలకు దిశానిర్దేశం చేసిన అత్యంత ప్రామాణిక గ్రంథం. రాజ్యాంగంలో ప్రతిఫలించిన విలువలను కాపాడుతూ, దేశ అభ్యున్నతికి కట్టుబడి ముందుకు సాగుదాం. ఈ కార్యక్రమంలో బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ఆఫీస్ ఇంచార్జ్ భాగయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు మోర శ్రీహరి, పట్టణ కార్యదర్శి సూరం వినయ్, బిజెపి సీనియర్ నాయకులు, ఉరగొండ రాజు, వడ్నాల శేఖర్,చొక్కి శ్రీనివాస్, జిందం సంతోష్, మల్లికార్జున్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నామినేషన్ల పర్వం

ఖమ్మం: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొదటి ఘట్టమైన నామపత్రాల దాఖలు క్రతువు గురువారం మొదలుకానుంది. ఎన్నికల నిర్వహణకు ఉభయ జిల్లాల్లో అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటి విడతగా ఖమ్మం జిల్లాలో కొణిజర్ల, రఘునాథపాలెం, వైరా, బోనకల్లు, చింతకాని, మధిర, ఎర్రుపాలెం, భద్రాద్రి జిల్లాలో అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, కరకగూడెం, మణుగూరు, పినపాక మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆయా మండలాల్లో ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్ విడుదల చేసి పంచాయతీల వారీగా ఓటరు జాబితాలు ప్రదర్శిస్తారు. భద్రాద్రి జిల్లాలో 47, ఖమ్మం జిల్లాలో 63 చోట్ల నామపత్రాల స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రోజూ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. నామపత్రాల దాఖలుకు శనివారం వరకు గడువుంది. వీటిని ఆదివారం పరిశీలిస్తారు. ఉపసంహరణకు డిసెంబర్ 3 వరకు అవకాశముంది. పోలింగ్ డిసెంబరు 11న జరగనుంది. ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో బుధవారం నిర్వహించిన దూరదృశ్య శ్రవణ మాధ్యమ సమావేశంలో సమీక్షించారు.